



భవాని!

ఇలాగ కనబడుతుందని నేననుకోలేదు. పది సంవత్సరాల తర్వాత అనుకోని విధంగా, అవునా కాదా అన్నట్టుగా వూహించని వేషంలో కనబడింది.

రిక్షా దిగి, రిక్షా వాడికి డబ్బులిచ్చి, కాలిన ఇనుము పట్టుకున్నట్టుగా ఉన్న బాబుని భుజమ్మీద వేసుకుని లోనికి నడిచాను. బాబుకి మూడ్రోజుల్నించి, జ్వరం. ఏవో మాత్రలు కొని వేశాను. లాభం లేక పోయింది. నిన్న రాత్రి మరీ ఎక్కువై పోయింది. ఒక్కగానొక్క బాబు. అదొక్కటే ఆశాకిరణం. అందరకూ దూరమై, అందరూ ఉన్నా లేనివాడిగా, వాళ్ళందరకూ కాని వాడుగా ఒక్కడినే ఈ కాకినాడలో ఏకాకిగా బ్రతుకుతున్నాను.

అందుకే ఉదయాన్నే డాక్టరు దగ్గరికి పరుగెత్తుకొచ్చాను. డాక్టరు టెస్ట్ చేసి "ఏమీ గాభరా పడకండి. రెండ్రోజులు ఇంజక్షన్లిస్తే నయమవుతుంది" అని చెప్పారు. బాబువిషయమై ఎంతో గాభరా పడ్డాడు. ఆఫీసు నుంచి రాగానే "నాన్నా" అని చంకనెక్కి అల్లరి చేసే బాబు మూడు రోజుల్నుంచీ మాటలు రాని వాడిలా ఉంటే తనకెంత కడుపు తరుక్కు పోతుంది!

"సిస్టర్ సిరంజందుకో. . ." డాక్టర్ నర్సుని పిలిచాడు.

సిరింజి పట్టుకుని వచ్చింది సిస్టరు.

అప్పుడు చూశాడు తను. సిస్టరు. అవును— అదే ముఖం. అవే కళ్ళు. అదే ఆకారం. ఏ కళ్ళల్లోకి గంటల తరబడి చూస్తూ గడిపేవాడో, ఏ ముఖాన్ని చూస్తే ఆకలి, దాహం, నిద్ర అక్కర్లేక పోయాయో ఏ ఆకారం కనబడకపోతే రోజంతా వెలితిగా, బెంగగా, బాధతో మెలికలు తిరిగి పోయేవాడో ఏ కమ్మని మాట తన తొలి యౌవ్వనంలో గంధపు గుబాళింపులు వినిపిందో, ఏ చక్కని స్పర్శ తన జీవితంలో ఆరు ఋతువులు కలగలిపిన ఆనందంలోకి తీసుకెళ్ళిందో అవన్నీ ఒక్కసారి జ్ఞప్తికొచ్చాయి.

* * *

భవాని!

ఎక్కడా ఏ మార్పూ లేదు. ఆమె తనని చూసి పోలుస్తుందా? కనీసం గుర్తు పడుతుందా? సాధారణంగా ఆడది మారుతుంది. కాని తను పూర్తిగా మారిపోయాడు. రోజుకు రెండుసార్లు గెడ్డం గీసుకుని, వెయ్యని బట్ట వెయ్యకుండా తిరిగిన రోజులేవీ?

"నీ కళ్ళంటే నా కిష్టం. . 'నీ వంకీల జుత్తంటే నాకిష్టం' . ." అని తన కళ్ళను ముద్దు పెట్టుకుని, తన వంకీల జుత్తును ఒళ్ళో ఉంచుకుని నిమురుతూ గంటలకొద్దీ విశాఖ సముద్రపు ఇసక మైదానాల మీద గడిపిన క్షణాలు ఏవీ?

ఒకసారి అడిగాడు తను.

"నన్ను ప్రేమించావా? నా కళ్ళను ప్రేమించావా!"

అప్పుడు దూరంగా సూర్యుడు ఎవర్నో కోపంగా చూస్తున్నాడు. ఎవరో చిత్రకారుడు మంచి చిత్రం వేద్దామని రంగులన్నీ దగ్గర పెట్టుకుని మూడ్ పాడైపోయి, ఏం వెయ్యాలో, ఏం చెయ్యాలో తెలీక రంగులన్నీ కలగాపులగం చేసినట్టుగా ఉంది ఆకాశం.

'ఆంధ్ర జాలరి' నృత్యానికి సంపత్‌కుమార్ వేసిన సెట్టింగులా అద్భుతంగా ఉంది. సముద్రం పేరు తెలీని పిట్టలు ఆకాశంలో కిచకిచమంటున్నాయి. దూరంగా ఏదో షిప్, ఆంగ్లో ఇండియన్ అడదాన్లా మెరుస్తూంది. చేపల బుట్టల్ని మోసుకొస్తున్న జాలరి పడుచులు ఉల్లాసంగా ఏదో మాట్లాడుకుంటున్నారు.

మసక చీకటి మగతగా ఉంది.

అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. ఒక్కసారి చేతులు తన చుట్టూ వేసి తనని హత్తుకుపోతూ, ముఖం మీద ముఖం ఆన్చి బుగ్గని కసుక్కున కొరికింది. ఫుసుక్కున నవ్వింది.

"అదేం సరసం. . ." ఆశ్చర్యపోయాడు తను.

"అంతిష్టం" అంది పెనవేసుకుపోతూ.

ఇసకలో తను వెల్లకిలా పడుకున్నాడు. తన గుండెల మీద తల పెట్టుకుని భవాని. కొన్ని జ్ఞాపకాలు తుపాకి దెబ్బల్లా నిరంతరం బాధిస్తుంటాయి.

ఇద తిలో అనుబంధం మైనపు ముద్దలా కలిసిన రోజు. పూర్తిగా పెరగని సరుగుడు మొక్కల మధ్య తను, భవాని! చీకట్లో భవానీ కళ్ళు తనకో దేన్నో వెతుకుతున్నాయి. తన కాళ్ళని 'మంచి' వేసినట్టుగా పట్టేసింది.

"పెళ్ళెప్పుడు చేసుకుందాం" అన్నాడు తను.

"ఆ మాటిప్పుడెందుకు. . ." తన నోరు మూసేసింది. చేత్తో కాదు. తన నోటితో. భారమైన భవానీ గుండె ఆయాసంతో పూగిపోతూంది. తనని రెండు చేతుల్తో చుట్టేసింది. పిచ్చిగా కొట్టేసింది. నేచి సముద్రం ఒడ్డుదాకా చిన్నపిల్లలా పరుగెత్తి నురగతో ఆటాడుకుంది.

నైటు డ్యూటీకొచ్చిన పోలీసులా ఉన్నాడు చంద్రుడు.

"ఎలా ఉన్నాడో చంద్రుడు" అన్నాడు తను.

"ఎలా ఉన్నాడు?

"నీ మొహంలా"

"ఇంటికెళ్దాం పద" మళ్ళీ తను.

"అప్పుడే వద్దు. కొంచెం సేపు కూర్చుందాం హరీ. . . ప్లీజ్"

"మిగావాళ్ళు. . ." తనేదో అనబోయాడు.

"ముఖ్యంగా మా మావయ్య ఊర్లో లేడు. . . పూర్ణా ఓపెన్ ఎయిర్ థియేటర్లో ఏదో నాటకమని ఇంటిల్లిపాదీ పోయారు. . . ఎవరో సిన్మాయాక్టర్లు వేస్తున్నార్ట. . .చికాకని ఉండి పోయాను. . ."




# క్యాన్సరు విముక్తి (రొమ్ము క్యాన్సరు)

నా పేరు మారుపూడి ప్రభావతి. వయస్సు 48 సంవత్సరములు. నా గ్రామము ఈడుపుగల్లు. నా కుడి రొమ్ముపై క్యాన్సరు కాయ వచ్చియుండెను. క్యాన్సరు నిపుణులు రొమ్మును శస్త్రచికిత్స ద్వారా పూర్తిగా తీసివేశారు. అయినా దాని పక్క మళ్ళీ ఒక కంతి లేచినది. అంతేకాకుండా నా కుడి చెయ్యిపై వాపు వచ్చి బాధ పెట్టడం మొదలు పెట్టినది. క్యాన్సరు నిపుణులకు చూపించగా ఇది క్యాన్సరు సెకండరీసు వచ్చినది అని తెలుపుతూ నేను ఒక సంవత్సరము కన్నా ఎక్కువ బ్రతకనని ఖండితముగా చెప్పారు. ఇంతలో డా॥ బాబూరావుగారు ఆయుర్వేద పద్ధతి ద్వారా క్యాన్సరు రోగులను నయము చేసినట్లు తెలిసికొని అక్కడికి వెళ్ళి మందు తీసుకోవడం ప్రారంభించాను. 12 వారములు మందు తీసుకొనగా రొమ్ముపై బయలుదేరిన కంతి, చేతిపై ఉన్న వాపు పూర్తిగా తగ్గిపోయినది. ప్రస్తుతము నాకు ఎలాంటి బాధలు లేవు. నేను నా పిల్లలతో హాయిగా కాలము గడుపుతున్నాను. డాక్టరుగారికి నా హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు అర్పిస్తూ, ఈ స్టేటుమెంటు ఇస్తున్నాను.

ఇట్లు: మారుపూడి ప్రభావతి, C/O మారుపూడి బాలసూర్యప్రకాశరావు, పోస్టు: ఈడుపుగల్లు, తాలూకా: బెజవాడ, జిల్లా: కృష్ణా: (ఆంధ్ర).

డాక్టరుగారి అడ్రసు: డా. ఎం. బాబూరావు, క్యాన్సరు ఇన్‌ఫర్మరీ, ఇంటి నెం. 1—1—271/3, చిక్కడపల్లి, హైదరాబాదు—500020.

| పనిచేయు స్థలములు : | ఫోను : | రోజులు : |
|---|---|---|
| 1. హైదరాబాదులో | 64735 | ప్రతి గురువారము, శుక్రవారము |
| 2. మదరాసులో C/O హోటల్ సుధారా ఉస్మాన్‌రోడ్, టి. నగర్, మద్రాస్—17 | 445164 | ప్రతి శనివారము, ఆదివారము |
| 3. కోయంబత్తూరులో చేరన్ ప్యాలెస్, గోపాలపురం రైల్వేస్టేషన్ దగ్గర, కోయంబత్తూరు | 30558 30266 | ప్రతి సోమవారము ఉ॥ 7 గం॥ల నుండి సా॥ 7 గం॥ల వరకు |
| 4. బెంగుళూరులో హోటల్ బృందావన్, ఎం. జి. రోడ్, బెంగుళూరు—1. | 53271 | ప్రతి మంగళవారము ఉ॥ 6 గం॥నుండిసా॥ 6 గం॥ వరకు |

"నా కోసమేనా. . ." తను.

దానికి సమాధానం చెప్పలేదు. భుజం చుట్టూ తిరిగి కప్పుకుని, దూరంగా కనబడే ఏరాడ కొండ లైటు హౌసు వేపు చూస్తూంది. ఆ రోజుని మర్చిపోలేదు తను. తొలి యౌవనపు తొలిఉత్సాహానికి నీరులు పోసిన రోజు.

* * *

డాక్టరు చేతులు కడుక్కోడానికి లోనికెళ్ళాడు.

"బావున్నారా" అంది భవాని.

"బావున్నాను. మరి మీరో. . ."

"కన్పిస్తున్నాను కదా. . .చావలేక బ్రతుకు తున్నానంటే సినిమా డైలాగనుకుంటారు. . ." నవ్వి— "మీ బాబా. . .ఏం పేరు. . ." అంది.

"శ. . .శి. . కాం . ."

"ఎక్కడ . . ."

"రేపు ఫ్రీ తీసుకురండి. డొక్టర్ రెస్ట్ . . . తీసుకోండి. . ."

డాక్టరు చెప్పాడు.

బాటిలెత్తుకుని లోనికెళ్ళాను.

కవర్లో పెట్టి టాబ్లెట్స్ ఇస్తూ అంది.

"వీళ్ళమ్మేం రాలేదు. . ."

నాకు ఏం సమాధానం చెప్పాలో తెలీలేదు.

"ఎక్కడుంటున్నావో చెప్పావు కాదు. . ."

"వల్లభాయ్‌నగర్లో... చివరిల్లు. . ." చెప్పింది.

"మీరొచ్చిన్నాళ్ళయింది ఇక్కడకొచ్చి. . ."

"రెణ్ణెల్లు దాటింది"—తను.

"ఏం చేస్తున్నారు. . ."

"పొట్టలో..."

"ఎక్కడుంటున్నారు?"

చెప్పాను. "రే పాదివారం వస్తావా. . .ఒక సారి. . .నీతో మాట్లాడాలి. . ." కర్టెన్ తొల గించుకుంటూ బైటకొచ్చాను.

"రే పొద్దుగా" అంది.

* * *

ఆఫీసుకు వెళ్ళాలనిపించలేదు. ఫోన్‌చేసి చెప్పాను. బాబుని మంచమ్మీద పడుకోబెట్టి వంటవాణ్ణి పిలిచాను.

"టీ తెయ్యి. . .తల బద్దలై పోతోంది. . ."

"ఆయ్. . ." వెళ్ళిపోయాడు.

* * *

—ఆ రోజు ఎలాగా వీడిపోయింది. ఎంత గమ్మ త్తుగా కారంజల్లి తననుంచి తప్పించుకుంది. ఎంతగా ప్రేమించాడు తను. ఎన్ని ఆశలు నింపుకున్నాడు. తనలో. చిత్తనం వాటి నీరుపోసి పెంచి, వాటికి పాదులు తీసి, పదుపాయాలు కూర్చి, ఆకు వేసిన ప్రేమ తీగని పుటుక్కున పీకేసి నిర్దాక్షిణ్యంగా వెళ్ళిపోయింది. ఆ సమయంలో భవాని అడదాన్లా కనిపించలేదు తనకి. తన కళ్ళని తానే నమ్మలేక పోయాడు. ఎలా ఉండేది. ఎంత అమాయకంగా ఉండేది!

భవానిని చిన్నప్పట్నించి ఎరుగును తను.

ఆ అమ్మాయి విశాఖపట్నంలో కాదంబరివారి వీధిలో వచ్చు మేడింట్లో ఉండేది. ఆ పక్క వేడ తను తాతగారిల్లు. నాన్న పోవడంతో అమ్మ తనని తీసుకుని ఇక్కడికి వచ్చేసింది.

అమ్మ తనని తీసుకెళ్ళి మొసలికంటివారి స్కూల్లో జాయిన్ చేసింది. ఆ రోజంతా బెంగగా, భయంగా ఉంది. అంతా కొత్త పిల్లలు. ఎవ్వరూ పలకరించ లేదు. అందరూ కళ్ళిప్పుకుని చూడ్డమే.

మర్నాడు—

అందరికంటే ఆలస్యంగా వచ్చాడు తను.

తెలుగు మాస్టారు పాఠం చెప్తున్నారు.

"ఒక్కసారి ఆ ద్రౌపది అంతఃపురంలో ముడి వేసి ఉన్న తన జుత్తుని విప్పింది. అదెలా ఉందటా. .. పెద్ద పాము ఎలా బుస్సుమని లేస్తుందో అలాగ ఉందట. . ."

"మే ఐ కమిన్ సార్. . ." తను అలా అడగ్గానే ఎవరో పుసుక్కున నవ్వారు. ఆ అమ్మాయి నవ్వుతో మిగితావాళ్ళు ఉత్తినే ఒకటే నవ్వు. తను తెగ కుంచించుకుపోయాడు.

"పేరం రావడం నేర్చుకో. . ." మాస్టారు కసిరి రమ్మన్నారు.

తలొంచుకుని బెంచీ చివర కూర్చుని పుసుక్కున నవ్విన అమ్మాయి వేపు చూశాను. నీలం జాకెట్టు, నీలం పరికిణి, నీలం పోణి నీలం రిబ్బను కట్టుకుని ఉంది. జుత్తు ఇందాక చెప్పిన ద్రౌపది జుత్తులా ఉంది ఆ జుత్తు పెద్ద పాములా ఉందో లేదో తెలీదు కానీ ఆ అమ్మాయి నడుము దాటి కిందకు వేళ్ళాడుతూంది.

పుస్తకం తీసి చూస్తూ మొట్టమొదట బెంచీలో కూర్చున్న ఆ అమ్మాయి వేపే చూస్తున్నాను. బెల్ కొట్టారు. మాస్టారు వెళ్ళి పోగానే ఆ అమ్మాయి తల ఇటు తిప్పింది. తనూ చూశాడు. చూడగానే మరోసారి చూడాలనిపించేటట్లుగా ఉంది ముఖం. నవ్వులుంటే ఆ నవ్వునీ, మాట్లాడుతుంటే ఆ మాటల్నీ అన్నిటినీ ఆల్బమ్‌లో పెట్టి దాచేసుకో వా లనిపించింది.

తను అలా చూస్తూ ఉండిపోయాడు.

* * *

ఆ రోజు సాయంత్రం డాబా ఎక్కి తనూ, పెద్దమ్మ కూతురూ ఆడుకుంటున్నారు.

"సుధా. . . మా డాబా మీదకు రా. . . ఆడు కుందాం" పిలుపు వినబడితే చూశాను.

క్లాసులో పుసుక్కున నవ్విన అమ్మాయి...

"వస్తేరా" అంది సుధ. పిట్ట గోడ గబుక్కున దూకేసి వచ్చేసి "మవ్వా" అంది నన్ను చూస్తూ ఆ అమ్మాయి.

ఏం మాట్లాడాలో తెలీలేదు.

'మా హరిని నీకు తెలుసా' అంది సుధ.

"మా స్కూల్లో జాయినయ్యాడుగా" అంది.

"ఈ అమ్మాయి పేరు భవాని. . ."

"నా పేరు. . ." తను చెప్పబోయాడు.

"హరి". . . అంది భవాని.

"నీ. . . నీకెలా తెలుసు. . ." తను. కడుపు పట్టుకుని తెగ నవ్వింది భవాని.

"అహ. . .హ. . .హ. . . చూశారా ఎలా చెప్పేనో. నాకు మహామంత్ర తంత్రాలొచ్చు. అహ్హహహ్హ. . ."

డా. పి.వి.కె. రావ్,

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విశారద - వైద్యాచార్య)
వివాహము వారందరు వేయ నవసరము లేదు. మరణ్ణాస మలవలన కలిగిన నరముల బలహీనత, మూత్ర వ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ...
రావూస్ క్లినిక్,
SUVARNA

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిట్-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు

ఇంకా పొడుగు ఎదగండి
3" — 8"

నూతన శాస్త్ర పద్ధతిలో వ్యాయామములు ... ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు కండి. స్త్రీ పురుషులకు ఎక్కువ ... ఇవి వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రం లేదు. వివర ... ఉచితం.
New C.T. Hospital (CAP)
Azad Market, Delhi.

ఉచితం! ఉచితం !!
తెల్లమచ్చలు
మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షిం మా మందు ఎలా పని చేస్తుందో చూడండి రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట మందు పొందండి.
LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O KATRI SARAI (GAYA)

"ఒరి బడుద్దాయ్. నే నిప్పుడు చెప్పాను కదరా" . . . అంది సుధ అది భవానీతో తొలి పరిచయ్యం.

* *

"సెడ్! టీ."

తీసుకుని సిప్ చేస్తూ కూర్చున్నాను

"సెడ్... కూర చే చెయ్యమంటారు. . ."

"గావున్నాయి." బీన్స్... కాలెవ్... గోంగూరు. చెప్పాను.

"ఏదో ఒకటి చెయ్యి. . ." విసుపుగా అన్నాను.

* * *

నెవు రోజుల్లోఅవన్నాయిఅందరినీ కూడాట్టేది భవాని. తెలిసిన లబ్బాయిల్ని పిలిచేది. ఆ రోజు మధ్యాహ్నం వచ్చింది.

"సుధా. . . హరీ" అనుకుంటూ. భవానీ వేసకాలం చిన్న సైన్యం. అందాల సామ్రాజ్యానికి అందాల రాణిలా ఉంది.

"హరీ... ఇవాళ మా ఇంట్లో బొమ్మల పెళ్ళి. రావాలి. . . సుబేసి. . . వంట పంట్లులుని మ్వే. . ."

"నిజంగా పెళ్ళి లాగే ఆర్భాటం. పందిరి. చిన్న చిన్న లైట్లు. పంతులు. పేరంటాళ్ళు, పెళ్ళి కొడుకు విగ్రహ దుస్తు బొమ్మలు. పెళ్ళికూతురు పాత్రం తెల్లగా మెరుస్తూంది. తెల్లటి వేలి ముసుగు. తల దించుకుని సిగ్గు పడుతున్నట్లుగా ఉంది. వాళ్ళ నాన్నగారు కాశ్మీరు నుంచి తెచ్చారట ఆ పాలరాతి బొమ్మని. ఆ పాలరాతి బొమ్మని భవానీని పక్క పక్కన పెడితే రెంటి అందం ఒక్కటే అనిపించింది.

*

టేబిల్ మీద అన్నీ పెట్టేసి వెళ్ళిపోయాడు వంట మనిషి. తినాలనిపించ లేదు. బాబు ఒంటి మీద చెయ్యి వేసి చూశాను. నార్మల్‌గా ఉంది. కొంతలో కొంత సంతృప్తి. బాబు చిన్న చేతుల్ని చేతుల్లోకి తీసుకున్నాను. మెత్తటి చేతులు. కల్మషం ఎరగని గులాబీ రంగు చేతులు. ముద్దు పెట్టుకుని వాడిపక్కనవాడిమీద చెయ్యి వేసుకుని పడుకున్నాను.

* * *

"హరీ. . ." గట్టిగా అరుస్తూంది భవాని. పడుకున్న వాణ్ణల్లా ఒక్కసారి లేచాను. ఎండ విపరీతంగా ఉంది. ఎక్కణ్ణించి పిలుస్తూందబ్బా. వాళ్ళింటికీ, మా ఇంటికీ మధ్య గోడకి గాజు కిటికీ ఉంది. అందులోంచి.

"ఇలా రా. . ."

"దేనికి" అన్నాను ఆవలిస్తూ.

"చిన్న పనుంది" కేక లేసింది. విక్కారు వర్దు కుంటూ వెళ్ళాను.

"ఇరవై వాలు గంటలూ నిద్రేనా కుంభ కర్ణుడి మేనల్లుడి లాగ. ఆడుకుందాం రా. అప్పటికే వనీ, లక్ష్మి, శిరీష, గాయత్రి, సత్యప్రభ, కిరణ్ ఉన్నారు.

"రండ్రా" అంది. అందరూ పొడుగ్గా 'క్యూ' నిలబడ్డారు వాళ్ళ చావిట్లో.

"రా" అంది. చేతులు పట్టుకుని లాగి నా చేతి వేళ్ళని తన చేతి వేళ్ళలో దోపి పట్టుకుని పైకెత్తింది. ఒక్కసారి నిద్ర మత్తు వదిలి పోయింది. గులాబీ రంగు చేతులు మెత్తగా ఉన్నాయి. ఏదో తెలీని అనుభూతి. సిగ్గుగా వుంది. వేళ్ళు పట్లు తప్పుతుంటే గట్టిగానొక్కుతూ పట్టుకుంది

"పచ్చి పెసరా గులాబీ పూలు
చిన్న పిల్లలందరు కదలండి ...
ముళ్ళున్నా గుచ్చుకోవూ ...
పూలున్నా పూలు కావూ ...
కోస్తేనే మొగ్గలు ... కొయ్యకపోతే సిగ్గులు
చెప్పకపోతే తిట్లు
చెబితే బబ్బట్లు
నీ పేరు చెప్పు ... నీ మొగుడి పేరు
చెబుతాం
తిరిగితే తిమ్మరి, తిరగంది తిమ్మనం
పట్టుకోమ్మ పట్టుకో ... ఆ కొమ్మని
తేనె తుట్టు పట్టుకో ... తేనె తుట్టు
కొట్టుకెళ్ళి చిన్నవాణ్ణి పట్టుకో ...
చిన్నదాన్ని పట్టుకో ..."

ఎంత చక్కగా పాడింది పాట. మిగతా పిల్లలు వెనక పాట. చివర వచ్చిన వాణ్ని పట్టుకోవడం. దొరికిపోయినందుకు వాణ్ని రకరకాలుగా ప్రశ్నలడిగి పనులు చేయించి ఏడ్పించడం. ఆ పంక్తి చివర తను ఉన్నాడు. ఈ సారి తను దొరికి పోవడం ఖాయం. భవానీ ఎలాగ ఏడ్పిస్తుందో ఏమో బిక్కచచ్చి పోయాడు దొరికిపోయి. చెయ్యి పట్టుకుని పిట్టగోడ దగ్గరికి తీసుకెళ్ళి అడిగింది.

"నీ పెళ్ళాం పేరు చెప్పు ..."

"నాకేం తెల్సు ..."

"ఎవరిపేరో ఒకరి పేరు చెప్పు."

ఏమీ చెప్పలేదు.

"నా పేరు చెప్పెయ్యేం ..." తన చుట్టూ చేరిన మిగతా స్నేహితులకి చెప్పింది.

"భవానట ... నేనే హరి పెళ్ళాన్ని ..." ఆ మాట అంటున్నప్పుడు ఎంత ఎగిరి గెంతిందో! ఆ తర్వాత తన కర్థమైంది ఆడపిల్లల ఆలోచనలు



ఎంత ముందు కెళతాయో!

* * *

"హరీ ..." పిలుస్తోంది భవాని.

పడుకున్న వాణ్ణల్లా ఒక్కసారి లేచాను. ఎండ విపరీతంగా ఉంది. కిటికీ వేపు చూస్తే కళ్ళు బెగ్గులమన్నాయి. పక్క వేపు చూశాను. బాబు హాయిగా నిద్రపోతున్నాడు. గబుక్కున లేచి వెళ్ళాను.

తలుపు తీశాను.

అవును, నిజంగా భవానే! కల కాదు. నిజంగా భవానే!

"నువ్వా!" ఆశ్చర్యపోయాను.

"రా ... రా ... కూర్చో ..." తెలిని గాభరా. చుట్టూ చూస్తూ కూర్చుంది. ఏం మాట్లాడాలో తెలటం లేదు. కంగారుని అణుచుకోటానికి సిగరెట్టు తీశాను. వెలిగించి, గుండెల్నిండా పొగ పీల్చి చూశాను.

ఉదయానికీ, ఇప్పటికీ ఎంత తేడా, ఉదయం ఆ డస్టర్లో దాచుకున్న సౌందర్యం, ఇప్పుడు డెకరాన్ చీరలో ద్విగుణీకృతంగా ఉంది.

నేరేడు పండు చీర అంచురంగులేదు. అదే రంగు జాకెట్టు. గుండ్రంగా మిలమిలా మెరుస్తున్న బొట్టు. ముక్కున మిలమిలా మెరుస్తూ ముత్యం. తీర్చి దిద్దుకున్న కాటుక కనులు. చెవులకు నీలం, ఎరుపు రాళ్ళతో దుద్దులు.

"ఇప్పుడే వస్తా ఉండులని" లోని కెళ్ళాను.

స్టవ్ మీద డికాక్షన్ పడేసి భవానీవేపు చూశాను. బట్టల కొట్టుల 'షో' కేసుల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేయబడ్డ రవివర్మ వెయ్యని బొమ్మలా గది ఉద్దాల తలుపుల్లోంచి కపబడుతోంది.

"కాఫీ పెడుతున్నావా?" అంది.

"కాదు" అన్నాను.

"ఏం చేస్తున్నావు?"

"టీ చేస్తున్నాను" నవ్వింది. అదే నవ్వు. పూబి అందంగా కన్పించే వాడికి ఆ నవ్వు అందంగా కన్పిస్తుంది.

గదిలో కొచ్చి కూచుని అడిగాను.

"ఇన్నాళ్ళూ ఎక్కడున్నావు ..."

"ఏమిటీ ఉద్యోగం ..."

"పెళ్ళి చేసుకున్నావా ..."

"పిల్లలా ..." ఐదు నిమిషాల కొకసారి వేసిన ప్రశ్నలు ఏ ఒక్కదానికి సమాధానం చెప్పలేదు.

నిద్రపోతున్న బాబు దగ్గిర కెళ్ళి చేతిలోకి తీసుకొని, "బాబు బాగున్నాడు ... వీళ్ళమ్మ ఎక్కడుందని అడిగితే చెప్పవు కాదేం" అంది.

"ఆ విషయం చెబితేనేగాని నీ విషయాలు చెప్పవా. వాళ్ళమ్మ చచ్చిపోయింది" అన్నాను.


"అ...లా...గా" అంది.

రెండు కప్పుల్లో టీ తెచ్చాను. తన ముందు ఒకటి పెట్టి, నే నొకటి తీసుకున్నాను.

నేను టీ తాగుతూ భవానీ పాదాలవేపు చూశాను. మట్టెలున్నాయి. మెళ్ళో మాత్రం పెళ్ళయినట్టుగా ఏ గుర్తులూ లేవు.

* * *

ఆ రోజు భవానీ తనకు చేసిందానికి ఈ రోజు



ఇంత మర్యాద చెయ్యక్కర్లేదు. ఆ రోజు తనలో ఎంత కసిని నింపింది. ఎంత దెబ్బ తీసింది. అవన్నీ జ్ఞాపకం ఉండే ఉంటాయి. అవును ఉంటాయి. ఆడది ప్రతి చిన్న విషయాన్నీ జ్ఞాపకం ఉంచుకుంటుంది.

కప్పు టీపాయ్ మీద పెట్టేస్తూ అంది:

"నన్ను క్షమించ గలవా ..." చూశాను. తల వంచుకుంది. బొటన వేలితో నేలమీద గీతలు గీస్తోంది.

"నీ మనసెంత గాయపడిందో నాకు తెలుసు. గాయపడ్డంకాదు రాయైపోయిందని నాకు తెలుసు. నా కథ వింటే ఆ రాయి పగిలి అందులోంచి నీళ్ళు వస్తాయి. నీ కన్యాయం చేశాననా. నేను అన్యాయమైపోయాను. మోసపోయాను. మగవాడి తొలి ప్రేమను చులకనగా చూసే ఏ ఆడదీ బాగుపడదు. ఆ నిజం నాకు తెలిసింది. హరీ... హరీ ... నాకు తెలిసింది.."

చెంప చెళ్ళున కొట్టి క్షమాపణ చెప్పేస్తే సరా. అది ఆడదానికే చెల్లింది. చెంప మీద కొట్టినా, చెంపమీద రాసినా ఆడదానిలాగే ఆ చేతి గాజులు కూడా అన్ని రంగులనూ ఒకే క్షణంలో మార్చుకుంటాయి

* * *

ఆటలగా, అల్లరుల కాలం దాటి పోయింది భవానీ అందరితో ఆటలూ, మాటలూ తగ్గించేసింది. ఆఖరికి తనతో కూడా ఇన్నాళ్ళ లాగా నవ్వులు కేరింతలు ఇవేవీ లేవు. భవానీని అమ్మాయిల క్లాసుల్లో జాయిన్ చేశారు. అప్పట్నుంచి కన పడ్డమే గగనమై పోయింది. తను బస్ స్టాప్ దగ్గర కాపలా కాసేవాడు. ఒక రోజు కనబడింది.

"ఏం భవానీ ... ఎక్కడా కనబడ్డం మానేశావు... మర్చిపోయావా... ఒకసారి వచ్చి మాట్లాడితే అరిగి పోతావా ..." అంత ప్రేమించేయబడుతూ ఎందుకిగాడో ఇప్పటికన్నా తెలీదు.

"మా మావయ్య ... నీకు తెలీదు హరీ ... మగ వాళ్ళతో మాట్లాడినట్లు కనిపిస్తే తోలు వలిచేస్తానన్నాడు ... క్లాసులు కూడా మాన్పించేస్తాట ..."

"మరెలా మనం కలియడం ...

"కలవాలా" తన కప్పుడు ఎంత కోపమొచ్చిందో ఆడపిల్లలు అన్నీ మగవాళ్ళ చేతే చెప్పిస్తారు. అది వాళ్ళ టెక్నిక్.

"రేపు మధ్యాహ్నం నాలు గ్గంటలకు కాలేజీకి ఎదురుగా ఉన్న మామిడితోటలోకి రా ... మాట్లాడాలి ... వస్తావా ..."

అమ్మో ... ఒక్కత్తినీనా ...

"కాదు ... మీ అమ్మమ్మను తీసుకురా."

"వస్తాన్లే ... చూడా ఏడుపు ..." నవ్వింది.

* * *

మర్నాడు నాలుగ్గంటలకు మామిడి గెట్టు మీద వలో తను కూర్చున్నాడు. ఆ అమ్మాయి వచ్చింది. చెప్పాలి తను ప్రేమిస్తున్నట్టు చెప్పాలి. ఎలాగా. గొంతు పెగలటం లేదు. ఆ అమ్మాయి కోసం తెచ్చిన చాక్లెట్లు ఒక్కొక్కటే తినేస్తున్నాను.

కుంకుమ రంగు పరికిణీ వేసుకుని వచ్చింది. పల్లె పువ్వుల జాకెట్టు. వలుపుదే వాణి.

"చెప్పు. దేనికి రమ్మన్నావ్?" చిటికిన వేలు గోరును కొరుకుతూ అంది.

"ఏం లేదు. ఉత్తినే ... నిన్ను చూడాలని ..."

"అంతేనా" అంది. చెబ్దామనుకున్న మాటలు. గుండె ఎడారిలో ఎండి పోయాయి. బైటకురాని ఆ మాత్రం గ్రహించి ఆ అమ్మాయి ఏమైనా అంటుందనుకున్నాను. కానీ ... కానీ... అనలేదు.

ఏవో కబుర్లయ్యాక 'వస్తానని' నవ్వుకుంటూ వెళ్ళిపోయింది.

■ ■ ■

ఈ సారెలాగైనా చెప్పాలి. చెప్పాలి. పరీక్షలకు హాల్ టికెట్ తీసుక వడాని కెళుతోంది.దాన్లో కిళ్ళీ బడ్డీ ప్రక్కన కాశాను. అదుగో వస్తోంది. ఎవరో ప్రక్కన ఫ్రెండ్స్.

"భానీ ..." పిల్చాను.

ఆగి వెనక్కి తిరిగి చూసింది.

"నువ్వా ..."

"పరీక్షలకా?"

"అవును."

"ఎప్పటితో ఐయిపోతాయి."

"ఇవాళే మొదలు ... ఎందుకు?" నవ్వు.

"చివరి రోజు వేట్నేకి సిన్మా కెళ్దాం. వెంకటేశ్వ రాకీ. జ్ఞాపకముంచుక్ ... రా ... మర్చిపోకు..."

"అలాగే వా ..." సమాధానం చెప్పలేదు. కెళ్ళిపోయిందని వెళిపోయింది. వస్తుందా? తాతయ్య ఇల్లు భోమ్మిపోతే తను భవానీ ఇంటికి ప్రక్కే ఉండేవాడు. ఇప్పుడన్నీ చిక్కులే. వాళ్ళింటి వెళ్దామంటే ఆ మావయ్య గా డొకడు.

*   *   *

— నేను ఒంటిగంటున్నర కల్లా సిన్మాహాలు కెళ్ళాను. పావు తక్కువ రెండు కొచ్చింది భవానీ. చిప్ప చినుకులు పడుతున్నాయి. రాదనుకున్నాను వచ్చింది ఎంత ఆనందం వేసిందో నా కోసం, నేను రమ్మనమని పిలవగానే మొట్టమొదట వచ్చిన వ్యక్తి తొలిసారిగా ఇదీ అడవి తెలీని ఏదో అనుభవాలని పొందాను.

అంతే. ఆ తర్వాత చాలా రోజులు భవానీని కలియలేదు. తొలి రోజుల్లో భవానీ అంత సిప్పి వాళ్ళే చేసింది తనని.

తర్వాత వారం రోజుల తర్వాత భవానీ వాళ్ళు పచ్చ మేడ కాళి చేసేశారు. ఎక్కడకు వెళ్ళిపోయారో తెలీదు. ఏమైందో తెలీదు. అక్కడికి అడిగాడు. కొంతమంది కాకినాడ, హైద్రాబాద్, నాగ్‌పూర్ వ్యాపారం కోసం వాళ్ళ మావయ్య వెళ్ళిపోయాడు. అందర్నీ తీసుకుపోయాడు అన్నారు.

వెళ్ళే ముందు ఒక్క చిన్న మాట చెప్పివెళ్ళింది కాదే. భవానీ భవానీ ... నెల రోజులు మనిషికాలేదు.

*   *   *

అలాగ వెళ్ళిపోయిన భవానీ, మరి కనిపించ దను కున్న భవానీ రెండు సంవత్సరాల తర్వాత అకస్మాత్తుగా కన్పించింది.

"నా మావయ్య వ్యాపారం మళ్ళీ వైజాగ్‌లో ప్రారంభించాడు కొన్నాళ్ళిక్కడే ఉంటాం." అంది.

తనకి చాలా ఆనందం వేసింది.

ఆ రోజు వాళ్ళ మావయ్యా వాళ్ళు పూర్ణా హౌసెస్ థియేటర్లో నాటకం ఉందని వెళ్ళారని వచ్చింది. తొలిసారిగా తొలి యౌవనపు తొలి ఉత్సాహానికి ఊపిరులు పోసిన రోజు.

మళ్ళీ అడిగాడు తను.

"మనం పెళ్ళెప్పుడు చేసుకుందాం. . ."

"ఈ రెండు సంవత్సరాలూ నా కోసమే ఉన్నావా" అంది.

"అవును. . ." అన్నాను. నవ్వింది. అలా నవ్వినప్పుడే భవానీ అంటే ఏమిటో తెలిసింది. ఆడదంటే ఏమిటో తెలిసింది.

"నువ్వు పెళ్ళి చేసుకో. .. హాయిగా పిల్లల్ని కను. సుఖపడు" అంది.

"నేను పెళ్ళి చేసుకుంటే నిన్నే చేసుకుంటాను."

ఆ మాటకి భవానీ ఏం అన్లేదు. చాలాసేపు సముద్రాన్ని చూస్తూ కూర్చుంది. ఉలకదు. పలకదు. కొంతసేపయ్యాక ఏడుపు వినిపిస్తే చూశాను.

"ఏం భవానీ. . .ఏం ఏడుస్తున్నావు. . .ఏడ్చే టంత కష్టం నీకేం కలిగింది. ."

"నువ్వు నన్ను ప్రేమించావు. నిజమే. చిన్నప్పట్నించి నేనంటే నీకెంతో ఇష్టం. నాకు తెలుసు. కానీ పాడైపోయిందాన్ని పెళ్ళి చేసుకుంటావా? అంది భవానీ.

నాకు నోట మాటరాలేదు.

"అవును హరీ. . .నువ్వూ, నేను తోటలంట తిరగడం, సిన్మాలకు కలవడం మా మావయ్య కనిపెట్టాడు. అప్పుడె ఒక రోజు శాస్త్రి నన్నడిగాడు. అతనో నేను అప్పుడే చెప్పాను—చేసుకుంటే హరినే పెళ్ళి చేసుకుంటాను. లేకపోతే లేదని... ఆ రోజు తనను దయా దాక్షిణ్యం లేక చీకటి కొట్లో పడేసి, బెల్టుతో ఎన్ని దెబ్బలు కొట్టాడో తెల్సా. అయినా నేను నా నిర్ణయాన్ని మార్చుకో లేదు. అలా నెల రోజులు నేను చిత్రహింసలు అనుభవించాను. ఆఖరికి ఇక్కడుంచితే లాభం లేదని వ్యాపారం ఏకంగా కాకినాడకి మార్చేశాడు. నన్ను అక్కడికి బలవంతంగా లాక్కుపోయాడు. ఈ విషయాలు నీతో చెపుదామన్నా ఇరవైనాలుగ్గంటలూ నన్ను కనిపెట్టి ఉండమని మనుష్యుల్ని పెట్టాడు. . ."

"నిజంగా. . .నా. . ."


"కాకినాడలో వారం రోజులు మామూలుగా గడిచాయి. ఆ తర్వాత ఒక రోజు చాటుగా బస్సెక్కేశాను. విశాఖలో దిగాను. ఎలా తెలిసిందో బస్టాండులో మా మామయ్య మనుష్యులు. మళ్ళీ కాకినాడ లాక్కువెళ్ళారు. ఆ రోజే నా జీవితం ఆఖరు.

ఆ రోజు రాత్రి మావయ్యొచ్చాడు. తనని పెళ్ళి చేసుకొమ్మని అడిగాడు. నేను నా ప్రాణం పోయినా సరే చేసుకోనన్నాను. ఎలా చేసుకోవో చూస్తా నన్నాడు. దుర్మార్గుడు. నీచుడు. చండాలుడు. ఆ రోజు తను మంచి నిద్రలో ఉంది. గడియ పెట్టిన తలుపు ఎలా తీశాడో తన జీవితాన్ని నిలువునా నాశనం చేశాడు. తనని పాడు చేశాడు. అయినా మావయ్యతో పెళ్ళికి ఒప్పుకోలేదు తను.

బలవంతంగా పెళ్ళికి ఏర్పాటు చేశాడు. మర్నాడే పెళ్ళి. పని మనిషి సాయంతో ఇంట్లోంచి తప్పించుకున్నాను. నీ దగ్గరకు రావాలనిపించలేదు. పాడై పోయిన దాన్ని ఏమని నీ దగ్గరకు రావాలి.


దంత వైద్యులు చెబుతున్నారు:
చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి, నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని, చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.

**ఫోర్‌హాన్స్ టూత్ బ్రష్ వాడండి. ప్రత్యేకంగా రూపొందించబడిన ఫోర్‌హాన్స్ డబుల్-యాక్షన్ టూత్ బ్రష్ మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేస్తుంది.**




పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హాన్స్ పద్ధతి నేర్చుకోండి. "పళ్లు, చిగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం ఉచితంగా కావాలంటే ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హాన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ నెం. B 9-165 పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020. ఏ భాషలో కావాలో వ్రాయండి

**ఫోర్‌హాన్స్**

డబుల్-యాక్షన్ టూత్ బ్రష్
—దంతవైద్యునిచే సృష్టింపబడిన
ఫోర్‌హాన్స్ టూత్ పేస్టుకు సరియైన జోడీ.

195F-152 TEL




వచ్చి నీ జీవితంలో చిచ్చు రగిలించాలి. ఎక్కడెక్కడో తిరిగాను. ఆరు నెలలు ఎంతగా పిచ్చెపోయానో చెబితే నువ్వు వినలేవు. కానీ మళ్ళీ హైదరాబాదులో ఒకరోజు మామయ్య మనుషులకి దొరికిపోయాను. అప్పుడే వైజాగ తీసుకొచ్చాడు. నిన్ను కలవమన్నాడు. నిన్ను పెళ్ళికి ఒప్పించమన్నాడు. నిన్ను నేను ప్రేమించినందుకు నీతో ఒక రోజు గడపాలను కున్నాను. ఆ రోజు గడిపాను. అంతే. ఆ తర్వాత నీ జీవితంలోంచి తప్పుకుందా మనుకున్నాను.

అంచేత చెప్పాచెయ్యకుండా తప్పుకున్నాను.

* * *

"పది సంవత్సరాలౌతుందా మనం కలుసుకుని" అంది భవాని

"అవును" అన్నాను.

"ఆ రోజు నిన్నలా తగిలేసినందుకు, అవమానించి నందుకు నేనెలా బాధ పడ్డానో తెల్సా. . ఆ భగ వంతుడికే తెలియాలి. . ." అంది.

అన్నీ దొంగవేషాలు. నటన. సినిమాల్లో నటిస్తే మంచి నటి అవును. ఇలాంటి ఆడదాన్ని ఏమంటారో తెలీదు. బిచ్, ఒంట్లో వయసు, పొగరు ఉండీ ఇష్టమొచ్చినట్లుగా, ఇష్టమొచ్చిన వాళ్ళతో తిరిగే వాళ్ళని ఏమంటారు. అలాగే తిరిగింది భవానీ. అంత వరకూ భవానీ మీద ఎంతో ప్రేముండేది తనకి. ఎంతో అభిమానం. ఏ క్షణాన వస్తుందోనని ఏ క్షణాన చూడగలనా అని తపన.

* * *

ఆ రోజు అలా కన్పిస్తుందని కలలో కూడా అనుకోలేదు.

ఎవరో ఫ్రెండ్స్‌తో మనసు బాగులేక 'నాజ' లోకి వెళ్ళాం. బోయ్ ఎవరికి కావలసినవి వాళ్ళ కిస్తున్నాడు.

బ్రాందీ బాటిల్స్ ముందేసుకుని నలుగురు మిత్రులూ కబుర్లలోకి దిగారు. తను మవునంగా ఆలోచిస్తున్నాడు. భవానీ ఎక్కడుందో అదే ఆలోచన.

ఏదో మాట వినపడితే తేరుకున్నాడు.

బోయ్ ఏదో చెబుతున్నాడు. మా వాళ్ళు ఓ.కే. కొట్టారు. డబ్బు తీసి ఇచ్చారు. అందరూ లేచి గ్లాసులు చేతో పట్టుకునే తూలుతూ నడుస్తున్నారు.

పైన మేడ మీద గదులు.

ఒక గదిలో కెళ్ళి కూచున్నాం. చీకటి. కరెంటు లేదా?

"ఉంది" అమ్మాయి గొంతు చీకట్లో.

ఆ వెనువెంటనే లైటు వెలిగింది.

మంచం మీద అమ్మాయి ఒత్తిగిల్లి పడుకుంది. నగ్నంగా ఆమె వీపు, నడుం వంపు, పిరుదులు, కాళ్ళు కనబడుతున్నాయి.

"డర్టీ స్కౌండ్రల్స్. ఐ డోంట్ లైక్ దిస్... ఐ యామ్ గోయింగ్". లేచాడు తను కోపంగా. మా వాళ్ళల్లో ఒకడు నా దగ్గర కొచ్చి బతిమిలాడు తున్నాడు. అయినా నేను వినలేదు.

"ఇంత బుషి వంటే మేం వదిలేద్దాం. ఇక్కడి కెందుకొస్తివూ. నువ్వు ప్రేమించింది వస్తుంది కదా. దాని కోసం తపస్సు చేసుకో. పో. . ."

గది తలుపు తియ్యబోయి మంచం వేపు చూశాను.

అదే సమయంలో మంచమీద అమ్మాయి తన వేపు చూసింది.

భవాని!

"భవానీ!" కేక పెట్టాడు తను. పిచ్చివాడయి పోయాడు. ఏం చేస్తున్నాడో తెలీదు. జుత్తు పట్టుకుని కొట్టాడు. విదిలించుకుని దుప్పటి చుట్టు కుని మంచమీమ్మించి లేచి తన చెంపమీద చెళ్ళుమని కొట్టింది.

తన భవాని. రాత్రి పగలనాతన కళ్ళల్లో, కలల్లో కనిపించే రంగుల బొమ్మ.ఇది నిజమా. కలా. నిజమే నని తెలిసేసరికి పిచ్చెక్కి పోయింది.

"ఎవరు నువ్వు? కట్టుకున్న మొగుడివా. నన్ను కొట్టడానికి. . ." భవాని.

"నే నెవర్నా. నేను నీ హరిని. హరిని భవానీ! హరిని. నిన్ను ప్రేమించిన హరిని. నీ కోసం బతుకు తున్న హరిని. . ."

"నా కోసం ఎవరూ లేరు. నా ఇష్టం. నువ్వు ముందు అవతల కెళ్ళు. . ."

"నీ తోనే అవతల కెళతాను. . ." తను.

భవానీ చెయ్యి పట్టుకుని లాగాడు. భవానీ అటు గింజుకుంటోంది. ఇంతలో ఆ హోటల్ వాళ్ళు వచ్చారు.

"వీణ్ణి నాలుగు తన్ని అవతలకు పంపించండి" తన భవానీ ఆ మాట అంది. ఎవరి మాటలు వింటే తను పొంగి పోయి పరవశించి పోయేవాడో ఆ భవానీ మాటలే అవి.

ఆ ముగ్గురూ తనని ఎలా ఏతక తన్నారో తెలీదు. తెల్లారి లేచేసరికి హోటల్ ముందు లాన్‌లో ఉన్నాడు. లేవగానే పనివాణ్ణి అడిగాడు. రాత్రి అమ్మాయి ఏదని. వాడి మాట వినేసరికి తనని నిలువునా ఎవరో రంపంతో కోస్తున్నట్టు అనిపించింది.

అప్పు డర్థమయింది భవానీ తత్వం. మగవాడితో ఆడుకోవడం. ఉపయోగించుకున్నన్నాళ్ళు మగవాణి ఉపయోగించుకోవడం. కోరికలు తీర్చుకోవడం. కొత్త కొత్త రుచుల కోసంఎగబాకటం. అలాగే ఎగబాకింది. ఎక్కడా స్థిరంగా ఉండలేరు. యౌవనం ఒక్కటే శాశ్వత మనుకుంటారు. వాళ్ళు ఆ పరాల తీట తీరిం తరవాత వాళ్ళకి జీవితం గుర్తుకొస్తుంది. బతుకు విలువ తెలుస్తుంది. తాము జీవితానికి ఎంత దూరమున్నామో తెలుస్తుంది. అప్పుడు బతుకును అందుకోవడానికి పరుగెడతారు. లాభం లేదని తెలీదు. ఎడారిలో పరుగుకి అంతం లేదు.

భవానీని అదే కలవడం. అదే ఆఖరు. తనలో కోరికలు రగిలించి, మంటలు పెసి, మత్తు నింపిన భవాని. చాలా రోజులు తనని జలగలా పట్టి జ్ఞాపకంగా ఉండిపోయింది.

* * *

"హరీ! ఆ రోజు నేను చేసిన దానికి మనస్ఫూర్తిగా క్షమించావని చెప్పు. వెళ్ళి పోతాను. అందుకే వచ్చా న్నే:ం" అంది.

"నే నెందుకు క్షమించడం. నే నెవర్ని కనక క్షమిస్తాను" అన్నాను. ఆడదాని దగ్గర ఒకే ఒక ఆయుధం ఉంది. అది ఏడుపు.

కళ్ళను తుడుచుకుంటూ అంది.

"నాది చిన్నప్పటి నించీ విచిత్రమైన మనస్తత్వం. ఆ తత్వం ఎలా వచ్చిందో నా కిప్పటికి అర్థం కావటం లేదు. అందరూ 'బాగుంటావు, బాగుంటావు' అనడం వలన అందగత్తె ననే గర్వం స్థిర పడింది. ఆ తరవాత డబ్బు. దానికి లోటు లేకపోయింది. అందుకే అప్పట్లో పెళ్ళంటే అసహ్యం. మగవాళ్ళతో ఫ్యాషన్ కి నమే తిరిగాను. అప్పట్లో నాకు పరువూ, మర్యాదా, మంచి సంప్రదాయం ఇవేవీ గుర్తుకు రాలేదు. మరి నలుగు రికీ ముఖం చూపించ లేనంతగా ఊబిలో ఇరుక్కు పోయాను. ఒక్కొక్కప్పుడు చేతిలో డబ్బు లేకపోయినా పరికి నీచమైన పనులు చెయ్యడంకూడా అసహ్య మనిపించనిదు. . . నేను తేరుకుని చూసేసరికి నాకని పిలిచే వాళ్ళు ఎవరూ లేకపోయారు. . ."

"క్షమించానని చెప్పు. వెళ్ళి పోతాను. . ." మళ్ళీ అంది.

"అంతా అయిపోయాక క్షమించినా, క్షమించ లేకపోయినా ఒకటే. . ." అన్నాను.

భవానీ లేచింది. నిద్ర పోతున్న బాబుని రెండు చేతులతో ఎత్తుకుని ముద్దు పెట్టుకుని నా చేతి కందిచ్చింది. నన్ను సూటిగా చూసింది.

“ఎప్పుడైనా బుద్ధి పుడితే… ఒక్కసారి మా ఇంటికి రా. అదే నేను ఆఖరి సారిగా నిన్నుకోరుకునేది. . .”

స్వాతి వానలా కురిసి వెళిపోయింది.

*   *   *

రెండు వారాలు గడిచినాయి. బాబుకి జ్వరం తగ్గి డాక్టరు ఫీజు ఇవ్వటానికి హాస్పిటల్‌కి వెళ్ళాను. భవానీ కనిపించ లేదు.

డాక్టర్ని అడుగుదా మనుకున్నాను.

ఏమని అడుగుతాను?

రెన్నెళ్ళయింది. ఆ రోజు ఆదివారం. వంట మనిషికి బాబు నప్ప జెప్పి వల్లభాయి నగర్‌కి బయలుదేరాను.

కష్టపడకుండానే భవానీ ఇల్లు దొరికింది.

చిన్న ఇల్లు. ఇంటి ముందు మనీ ప్లాంట్ తీగెలు. మెట్లెక్కి గుమ్మం లోంచి తొంగి చూశాను. తలుపు గొళ్ళెం రెండుసార్లు తట్టాను. లోపించి దగ్గు ఖనేల్, ఖనేల్ మని వినిపిస్తోంది. మగ గొంతు. ఇల్లు పొరపాటు పడ్డానేమో అని పించింది. వరండాలోకి నడిచి పిలిచాను. ఎవరూ పలుక లేదు.

“భవానీ. . . భవానీ. . .” మళ్ళీ పిలిచాను.

“ఎ. . .వ. . .రూ. . .” మగ గొంతు. వరండా దాటి లోన గదిలో కెళ్ళాను.

గదిలో నులక మంచం, మంచ మ్మీద వ్యక్తికి ఎన్నేళ్ళుంటాయో చెప్పడం కష్టం. నెరిసిన జుత్తు, వత్తుగా పెరిగిన గడ్డాల వల్ల ముఖం స్పష్టంగా కనిపించడం లేదు. మంచానికి ఒక పక్క పాత రాగి చెంబు. అతను కొన్నేళ్ళ బట్టి మంచాన పడ్డ వ్యక్తిలా ఉన్నాడు.

“ఎ. . .వ. . . రు. . . బాబూ మీరు” అతను అడిగిన మాటకి సమాధానం చెప్పలేదు.

“భవానీ ఉండే ఇల్లు ఇదేనా. . .” అడిగాను.

అవునన్నట్టుగా తలూపాడు.

“ఏదీ. . . ఉందా. . .” అన్న ప్రశ్నకు అతను సమాధానం చెప్పలేదు. మళ్ళీ అడిగాను.

“ఎవరు మీరు. . .”

నే నెవరో చెప్పాను.

లేచి కూర్చున్నాడు. ఊపిరి సలపకుండా వచ్చే దగ్గుని ఆపుకుంటూ.

ఆ మాటే అన్నాను అతనితో.

“అంతా అయిపోయాక. బతు కంతా కాలి పోయాక. జీవిత మంతా పాడై పోయాక, బుగ్గి బూడిదై పోయాక కనబడ్డావ్ బాబు. నువ్వు కనబడతావని ఎంత వెతికాను. . . లాభంలేక పోయింది. అం. . . తా. . .ఐ. . .పో. . .యింది. దగ్గు కమ్మేసింది. కొంచెం నెమ్మది పడ్డాక ఏడవ డం మొదలెట్టాడు.

ఎవరి గురించి చెబుతున్నాడో, ఈ ఉపోద్ఘాత మేమిటో ఎందుకో అర్థం కాలేదు.

“ఊరుకోండి. . .” అన్నాను.

“ఇప్పటికైనా పోల్చుకున్నావా బాబూ. . .” అన్నాడు.

“నేను. భవానీ మేనమామని. . . దుర్గా రావుని” మళ్ళీ అతనే అన్నాడు.

దుర్గా రావు.

ఎలాగ అయిపోయాడు. ఉక్కు మనిషిలా ఉండే వాడు. దుండలు దీరిన శరీరం. జావా ఎక్కి వెళు తుంటే పెద్ద పులిలా కనిపించే వాడు. ఎలా అయి పోయాడు.

ఇంతసేపూ అతను చెబుతూంది భవానీ గురించని ఇప్పటికి అర్థమయింది. గాభరాగా అడిగాను.


“భవానీ ఏమైంది. ఏమిటి జరిగిం దసలు…” చెప్పడం మొదలెట్టాడు దుర్గా రావు.

“ఆ మధ్య నువ్వు కనబడ్డావుట దానికి. . అవునా. . .ఎంతో కాలం నుంచి నిన్ను వెతుకు తోంది. నువ్వు కనబడలేదు. . .అకస్మాత్తుగా కనిపించేసరికి ఎంతగా ఉప్పొంగిపోయిందో తెల్సా. . . ఆ మధ్యాహ్నమే నీ దగ్గరకొచ్చింది. . .అవునా. . . మీ ఇద్దరూ ఏం మాట్లాడుకున్నారో ఏమైందో తెలీదు కానీ అప్పట్నించి నవ్వు, ఆకలి, భోజనం, నిద్ర, ఉద్యోగం అన్నీ మానేసింది. నా నరకానికి నువ్వే కారణమని నన్ను కొట్టింది, తిట్టింది. . . జబ్బు మనిషినని చూడకుండా చావచంపింది బాబూ” అతని గొంతు బొంగురుపోయింది.

“ఎందుకు. . .”

“దాని జీవితాన్ని నేను నాశనం చేశానట. . . లేకపోతే అది నిన్ను పెళ్ళి చేసుకుని హాయిగా ఉండే దట . . బరి తెగించి బజారుదానిలా ఊరూరా తిరుగుతూంటే, దాని కోసం రాత్రి పగళ్ళు వెతికి, వెతికి పట్టుకుని, మరి ఎక్కడకు వెళ్ళి పోకుండా, మేనకోడలు అనే మమకారాన్ని చంపుకో లేక పెళ్ళి చేసుకున్నాను. . .అదీ నా తప్పు. . .” ఆగాడు.

“నాకు తెల్సు బాబూ. . .నేను మీ ఇద్దరి మొడల తీరని అన్యాయం చేశాను. నేను కొవ్వెక్కి,




పరిశీలన

చిత్రం— కే. శివరామకృష్ణ ప్రసాద్

మదంలో ఉన్నప్పుడు మీ ఇద్దర్నీ కలవకుండా అడ్డుపడ్డాను. అందుకే ఇప్పుడనుభవిస్తున్నాను. .. నేనాడే ముందు చూపుతో ఆలోచించి ఉంటే ఇంత దాకా రాకపోను. . .ఐనా. . .భవానీకేం లోటు రాకుండా ఆ పచ్చ మేడ దాని పేరనే రాశాను. . . కానీ ఈ పదేళ్ళలో నవ్వడం పెట్టుకుని, నిన్నా తననీ విడదీశానని సాకు చెప్పుకుని, ఇష్టం వచ్చిన వాడితో, ఇష్టం వచ్చిన రీతిగా తిరిగినా ఊరుకున్నాను. దేనికోసం. . .దాన్ని చిన్నప్పట్నించీ నువ్వెంతగా ప్రేమించావో నేనూ అంతగానే ప్రేమించాను. . . కానీ మన దార్లు వేరైపోయాయి. . .”

“అయితే భవానీ ఎక్కడికి పోయింది. . .”

“ఎక్కడికి పోయిందంటే ఏం చెప్పను. . . నేను చచ్చిపోయాక నువ్వు కలిసినా బావున్ను. . . పాపం నీతో వచ్చేసును. . .నేనుండగా కలిశావు దాని పేర రాసిన ఆ పచ్చ మేడ అమ్మేసి, అప్పులు తీర్చేసి, మిగతా డబ్బుతో మరి తిరిగి రానని. . .వన్నాదిలి వెళ్ళిపోయింది. . .పిచ్చిపిల్ల. . .”

నేనొక్కసారి కరెంట్ షాక్ తిన్నట్టుగా ఫీలయ్యాను. మరి అక్కడ ఉండాలనిపించలేదు. మాటవరుసకైనా మాట్లాడకుండా వచ్చేశాను.

—తిరిగి కూర్చున్న సమయాల్లో తీయగా ఊహాల్లో మెదిలి బాధ పెడుతుంది భవాని. అందమైన ప్రదేశాల్ని చూసినప్పుడు, సున్నితమైన చేనేత వస్త్రాల నేర్పును చూసినప్పుడు, కొండపల్లి కొయ్యబొమ్మల్ని చూసినప్పుడు, హైదరాబాద్ సాలర్‌జంగ్ మ్యూజియంలో రెబెకా సుందరిని చూసినప్పుడు, ఏరాడ కొండ మీంచి కనబడే విశాఖ పోయుగాల సుందరి అందాల సముద్రాన్ని చూసినప్పుడు, అరకులో ప్రభాతకాలపు సువర్ణ దృశ్యాల్ని చూసినప్పుడు, బాపు ప్రబంధ సుందరాంగుల రేఖాచిత్రాల్ని చూసినప్పుడు, శరత్కాలపు వెన్నెల్లో విజయనగరం కోటను చూసినప్పుడు జ్ఞాపకం వస్తుంటుంది భవాని!

—ఏడాది తర్వాత ఒక రోజు అనుకోకుండా వైజాగులో దుర్గా రావు కనిపించాడు. మనిషి బాగానే ఉన్నాడు. సుస్తీ నయమైపోయినట్టుంది.

“భవానీ చనిపోయింది తెల్సా. . .బాబూ. . .” అన్నాడు.

మళ్ళీ అతనే చెప్పాడు.

“నన్ను ఒంటరిగా వదిలేసి వెళ్ళిపోయింది నీకు తెలుసు కదా. . .పట్టికెళ్ళిన డబ్బు ఎన్నాల్లో నిలవలేదు. . .అదై పోయాక రోజు గడవడానికి కొన్నేళ్ళు కంపెనీల్లో తిరిగిందట. తర్వాత ఒంటికి జబ్బులంటుకు పోవడంతో అందులోంచి తన్ని తగిలేసార్ట వాళ్ళు. ఆ తర్వాత జబ్బు ముదరట్లో, కొందరిళ్ళల్లో పనులకి కుదిరిందట . జబ్బు ముదిరి పోవడంతో రోడ్డున పడింది. . . చచ్చిపోయిన అర్భాల్లగ్గాని నాకు తెలీలేదు. . . మున్సిపాల్టీ వాళ్ళు తగలెట్టేసార్ట. . .”

ఒక్కసారి నాకు ఏడుపు వచ్చింది. భవాని జీవితం ఇంత విషాదం అవుతుందని నేను కల్లో కూడా అనుకోలేదు. కొన్ని జీవితాలు అంతే. అవి కోరేవి సానుభూతి. రెండు కన్నీటి చుక్కలు అంతే. ★